నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు





## ఫిబ్రవరి 12నుంచి

# మినీ మేడారం

మేడారం, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-జనవరి 08:

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతర తేదీ ఖరారైంది. ఫిబ్రవరి 12 నుంచి ఫిబ్రవరి 15వరకు మేడారం మినీ జాతర జరగనుందంటూ 2024 అక్టోబర్‌లోనే మేడారం ఆలయ ట్రస్టు షెడ్యూల్‌ను ప్రకటించింది. జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించాలని మేడారం పూజారుల సంఘం రాష్ట్ర దేవ దాయ శాఖ అధికారులనుకోరింది. కాగా తా జాగా ఈ జాతర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష చేపట్టారు. భక్తులకు సౌకర్యాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్‌కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర అధికారులు హాజరయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సీతక్క, అధికారులను ఆదేశించారు.



మేడారం పూజారుల ప్రకారం, నాలుగు రోజులపాటు జరగ నున్న ఈ జాతరలో భాగంగా.. ఫిబ్రవరి 12న ఆలయ శుద్ధి, పూజలు, గ్రామ నిర్బంధంతో సహా ఆచారాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 13న, సమ్మక్క-సారలమ్మ దేవతలను పసుపు, కుంకుమలతో పూజిస్తారు. ఫిబ్రవరి 14, 15న మండమెలిగే కార్యక్రమం జరగనుంది. మిగతా 2లో..

## దేవస్థానాల అభివృద్ధిపై కలెక్టర్‌తో

# యశస్వినిరెడ్డి చర్చ





నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 08

పాలకుర్తి మండలంలోని ప్రముఖ వాల్మీడి దేవస్థానం పాలకుర్తి సోమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝూన్సీ రెడ్డి.. మిగతా 2లో..



2 లో..

## ఉమామహేశ్వర ఉత్సవాలకు

# సీతక్కకు ఆహ్వానం

## వివిధ పార్టీల నుంచి

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన బండి రమేష్

2







## దేవస్థానాల అభివృద్ధిపై

# కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చ

(మొదటిపేజీ తరువాయి..)

పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ఆలయాల పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. వాల్మీడి దేవస్థానం పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయం వనకొండయగుట్ట ఆలయాల పెండింగ్ అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయాల ప్రధాన నిర్మాణ పనులు, సౌకర్యాల కల్పన, భక్తులకు అందించవలసిన సేవలపై దృష్టి సారించారు. ఆలయ ప్రాంతాల్లో నిలిచిపోయిన పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ భాష సంబంధిత అధికారులను కోరారు. దేవస్థానాల అభివృద్ధి కోసం ఇప్పటికే కేటాయించిన నిధుల వినియోగం వివరాలను సమీక్షించారు. అభివృద్ధి పనులకు ఇంకా అవసరమైన నిధులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణాల్లో తాగునీరు, పారిశుధ్యం, ప్రామాణిక ఆవరణలు, లైటింగ్ వంటి సౌకర్యాల మెరుగుదలపై చర్చించారు.



భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత మెరుగుపరచడం కోసం సదుపాయాలు కల్పించాలని చెప్పారు. వాల్మీడి పాలకుర్తి ఆలయాలను బొమ్మరపోతాన గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఆలయాల చరిత్రను పర్యాటకులకు చాటిచెప్పే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం కల్పించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ప్రతిపాదిత ప్రణాళికలను అమలు చేయడంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఆలయాల అభివృద్ధి పనులను నిర్దిష్టమైన కాలపట్టికలో పూర్తి చేయాలని అధికారులను ఉద్బోధించా రు. భక్తుల అభిప్రాయాలను స్వీకరించి, అవసరాలకు అనుగుణంగా మార్పులు చేపట్టాలని సూచించారు. దేవస్థానాల ఆధ్యాత్మిక చరిత్ర రక్షణకు చర్యలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ రివ్యూ మీటింగ్ ఆలయాల అభివృద్ధికి దోహదం చేయడంలో కీలక మైలురాయిగా నిలిచింది. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి, ఆలయాలను భక్తుల కోసం మెరుగైన ప్రదేశాలుగా మార్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని ఝా న్సీ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు ప్రణాళికల అమలుపై ప్రభుత్వం నుండి మరింత సహకారం తీసుకుంటానని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, ఆలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.




## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

# రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జనవరి 08:

మండలం కేంద్రంలోని హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడోత్సవ బహుమతి ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి విజేతలైన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి,ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి పొందిన జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. విజేత జట్లకు అభినందనలు తెలియజేసి, వారి కృషిని ప్రశంసించారు. క్రీడలు యువత శారీరక మానసిక శ్రేయస్సుకు ముఖ్యమైనవని పేర్కొన్నారు. క్రీడలు పోటీ సామర్థ్యాన్ని, నాయకత్వ గుణాలను,జట్టుగా పని చేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా యువత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని, వారి భవిష్యత్తును మెరుగుపరచుకోవాలి" అని సూచించారు. అంబేద్కర్ యువజన సంఘం గ్రామ స్థాయిలో క్రీడల ప్రచారం యువతకు అవకాశం కల్పించడంలో చూపిస్తున్న కృషిని ప్రశంసించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాసదుపాయాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘం సభ్యులు, క్రీడాభిమానులు, గ్రామ ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 నుంచి మేడారం మినీ జాతర..

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రప్రభుత్వం రెండే ళ్లకు ఒకసారి మేడారం జాతరను నిర్వహిస్తుండగా.. భక్తుల అభ్యర్థన మేరకు ఇటీవలి కాలంలో మినీ జాతర (మండ మెలిగే)ను నిర్వహిస్తున్నారు. కాకతీయ రాజులకు ఎదురించి పోరాడిన ఆదివాసీ మహిళలు సమ్మక్క, సారక్కలను స్మరించుకునేందుకు ఈ జాతరను నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం తాడ్వాయి మండలంలోని చిన్న మేడారం గ్రామంలో నిర్వహించే సమ్మక్క-సారక్క జాతరకు గిరిజనలతో పాటు, పలు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు. తెలంగాణలో జరిగే ఈ అతిపెద్ద జాతరకు రాష్ట్రం నుంచి మాత్రమే కాకుండా మహారాష్ట్ర, ఒరిస్సా, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. వనదేవతలకు బంగారం (బెల్లం) రూపంలో తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఆ సమయంలో వనంలో కొలువైన వన దేవతకు జనం మధ్యకు రావడంతో అడవంతా జనసంద్రమవుతుంది.అయితే మహా జాతర నిర్వహించిన మరుసటి సంవత్సరం మినీ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనుంది. మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, రవాణా, భద్రత ఏర్పాట్లతో పాటు పలు ఏర్పాట్లు చేయనుంది.

## మీద పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్-జనవరి 08:

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ బండి రమేష్ అన్నారు. బుధవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్, ఎస్పి నగర్ కాలనీకి చెందిన చుట్టూగొల్ల హరినాథ్ బాబ్జి, అడ్వకేట్ రఘుపతి రెడ్డి, జీ.ఝాన్సీ, కె.అరుణ, తదితరులు బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్దె ధ్యేయంగా, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, మధు గౌడ్, అశోక్, వెంకటేష్ యాదవ్, మాధురి రాము, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలకు మంత్రి సీతక్కకు ఆహ్వానం

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 8:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్‌లోని ఉమామ హేశ్వర దేవస్థానంలో జరిగే ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్కకు అచ్చంపేట శాసన సభ్యులు చిక్కుడు వంశీకృష్ణతో కలిసి మంత్రి గారిని సన్మానం శాలువతో సన్మానం చేసి ఆహ్వాన పత్రికను ఉమామహేశ్వర దేవస్థాన పాలకమండలి చైర్మన్ బేరం మాధవరెడ్డి ఈ సందర్భంగా అంత సీతక్క మాట్లాడుతూ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి రోడ్డు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా సహాయము అందిస్తానని తెలియజేయడం జరిగింది.

# బాలానగర్ నాలాను పరిశీలించిన మేయర్

## దీర్ఘకాల సమస్యల పరిష్కారనికి కృషి

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ జనవరి 08:



దీర్ఘకాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పరిక్షిస్తుందని, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ అన్నారు. బుధవారం బాలనగర్ అల్లాపూర్ డివిజన్ లలో జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్, మరియు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ లు పర్యటించారు. వీరికి స్థానిక ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను వారు ఆదేశించారు. ముందుగా మేయర్ బాలానగర్ లోని నాలాను పరిశీలించారు. రెండు బస్తీల మధ్య ఉండే ఈ నాలాకు రిటైనింగ్ వాల్ కట్టడంతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరారు. అనంతరం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సప్తర్ నగర్, యూసుఫ్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ బస్తీల్లో పర్యటించారు. ఇక్కడి నాలాకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ లేకపోవడంతో వరదలు వచ్చిన సమయంలో బస్తీలు మునిగి పోతున్నాయన్నారు. అక్రమ నిర్మాణాలపైన స్థానికులు మేయర్ కు, జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసి వీటిని తొలగించాలని కోరారు. దోమల బెడద అధికంగా ఉందని ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తూ బిజెపి కార్యకర్తల నిరసన

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

గురువారం రోజు మండల కేంద్రంలో భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం ) మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఆధ్వర్యంలో నిన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది తదనంతరం బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్. మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఒక్కొక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త బీజేవైఎం కార్యకర్త ఒక నిప్పుకణంతో సమానం మేము తలుచుకుంటే మీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఒక్కరు కూడా రోడ్డుమీద తిరగరు అడుగడుగునా అడ్డుకుంటా మీ ప్రభుత్వ వైఫల్యాలను దాడులను దోపిడిని ప్రజల్లోకి తీసుకెళ్తాం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే మీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల పునాదులు కూడా మిగలవు అని హెచ్చరిస్తూ అధికారం ఉందని అడ్డగోలుగా దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోబీజేపీ రాష్ట్ర నాయకులు. కర్ర శ్రీనివాస్ రెడ్డి. బీజేపీ వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి. బీజేపీ జిల్లా నాయకులు. గడ్డం నరేందర్. ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు వాసు. మేరుగు శ్రీను. రాయపర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మచ్చ శ్రావణ్ బీజేవైఎం మండలం కార్యదర్శి జక్కుల సందీప్. బీజేవైఎం నాయకులు. చిర్ర నాగరాజు. భాస్కర్ అనిల్.రాకేష్. తదిరులు పాల్గొన్నారు



# తిరుమల హోమ్స్ సందర్శించిన కార్పొరేటర్

## సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి.

## అసోసియేషన్ సభ్యులు ముద్దం నరసింహ యాదవ్ ను ఘనంగా సన్మానించారు

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ జనవరి 08:

డివిజన్ లోని ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, అభివృద్ధి తన లక్ష్యమని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. బుధవారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని శ్రీ తిరుమల హోమ్స్ ను ఆయన సందర్శించారు. స్థానికులు వారి సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... శ్రీ తిరుమల హోమ్స్ లోని సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ తిరుమల హోమ్స్ బ్లాక్ 2 అధ్యక్షులు వేణుగోపాల్, సెక్రటరీ నితీష్ జూబారి, సుజన్, దీపక్, సునీల్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# రక్తదానం రికార్డు బద్దలు

- -ఘనంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదిన వేడుకలు.
- -559 యూనిట్ల రక్తం ఇచ్చి అభిమానం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.
- -రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:





వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం వేకువ జాము నుంచే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వనపర్తి తిరుమల హిల్స్ లోని ఎమ్మెల్యే నివాసానికి వందలాదిగా అభిమానులు చేరుకొని పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు చేయూత ఆశ్రమంలో అనాధ పిల్లలతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆ తర్వాత ఖిల్లా గణపురం మండలంలోని గట్టు కాడిపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పేద విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అలాగే మార్కెట్ యార్డులో చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ నేతృత్వంలో మార్కెట్ కమిటీ సిబ్బంది, వ్యాపారులు, రైతులు, దడవాయిలు, హమాలీలతో కలిసి కేక్ కోసి వేడుకలు జరిపారు.ఆ తర్వాత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య ల నేతృత్వంలో వనపర్తి పట్టణం తో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువత 559 యూనిట్ల రక్తాన్ని ఇచ్చి రికార్డు బద్దలు కొట్టారు. మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా ఇంత పెద్ద మొత్తంలో రక్తదానం చేయడం ఇదే తొలిసారి అని రక్త సేకరణ చేసే ఆర్గనైజేషన్లు తెలిపాయి.

# రెండవ వార్డును అభివృద్ధి చేయడమే తన లక్ష్యం

## ఎమ్మెల్యే సహకారంతో బోరు మోటర్ మరమ్మతులు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్ రాజు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 08:



కంటోన్మెంట్ నియోజకవర్గం రెండోవార్డులోని ఎమ్మెల్యే శ్రీ గణేష్ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండో వార్డు అన్న నగర్ లోని గత కొన్ని రోజులుగా బోరు మోటర్ చెడిపోవడంతో, ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకువెళ్తే, తక్షణమే స్పందించి, కంటోన్మెంట్ బోర్డు అధికారి ఫన్నీ కుమార్ కు తెలిపారు. స్పందించిన బోర్డు అధికారులు బోరు మోటర్ మరమ్మతులు చేయించడం జరిగిందని శ్యాంసన్ రాజు తెలిపారు. గత కొన్ని రోజులుగా బోరు మోటర్ చెడిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలు ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు అధికారులకు, శ్యాంసన్ రాజు కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంద్రపాటి నాగరాజు, ధర్మి, అన్నా నగర్ మురళి, యాదగిరి, సిపిఎం యాదగిరి, పాండు, వరప్రసాద్, హైదర్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు వెంటనే ప్రారంభించాలి

## బిఆర్ఎస్ పార్టీ ఈదూరు ఐలయ్య డిమాండ్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 08

పెద్దవంగర మండల కేంద్రంలో ని పేదప్రజల వైద్య సౌకర్యం కోసం వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు వెంటనే చేపట్టాలని ఈదురు.ఐలయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దవంగర కాంగ్రెస్ ప్రభుత్వన్నీ స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ రోజు స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం క్రింద గౌరవ శ్రీ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి.దయాకర్ రావు మంజూరు చేయించిన పనులు మొదలు పెట్టకపోవడం పట్టించుకోవడం లేదని గ్రామాలలో,మండల కేంద్రంలో అభివృధి కుంటుపడి అభివృద్ధి నోచుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

పేద ప్రజల ఆరోగ్య రీత్యా పేద ప్రజలు వైద్య సౌకర్యం కోసం ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న ఇంకా పిహెచ్సి నిర్మాణం కోసం స్థల సేకరణ చేయకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.




పెద్దవంగర మండల కేంద్రంలో మహిళా సంఘాలకోసం మహిళా భవన్ ఏర్పాటు కోసం స్థలం సేకరించి. ఎస్డీఫ్ 10 లక్షలు నిధులు మంజూరు చేసి ఉన్న ఇంత వరకు మహిళా భవన్ ఏర్పాటు చేయకపోవడం విచారకరం అని అన్నారు.

తొర్రూరులో పోస్టుమార్టం డాక్టర్లు లేక మూతబడి ఉంది.పోస్టుమార్టం కోసం మహబూబాబాద్ వర్ధన్నపేట కోసం వెళ్లడానికి రవాణా ఛార్జీల తో పాటు కాలయాపన లేటు అవుతుందని అన్నారు.

చిట్యాల గ్రామంలో గత సంవత్సరంలో 33/11 కెవి సబ్ స్టేషన్ మంజూరు అయి ఉండి నిర్మాణ పనులు మొదలుపెట్టకపోవటం రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా రైతులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు.

గతంలో మంజూరు చేసిన మాజీ మంత్రి పనులు కమ్యూనిటీ హాల్ బీటీ రోడ్స్ దేవాలయాల నిర్మాణాలు చేయకపోవటం పెద్దవంగర మండల అభివృద్ధిలో వెనుకబడిపోయిందని తెలిపారు...

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వేనుకదాసుల. రామచంద్రయ్య శర్మ మండల యూత్ అధ్యక్షుడు కాసాని.హరీష్ మాజీ సర్పంచ్ చింతల.భాస్కర్ గుగులోతు.పటేల్ నాయక్ నునవత్.బాలు నాయక్ జటోతు రెద్య మాజీ ఎంపీటీసీ పసులేటి. వెంకటరామయ్య రసాల.సమ్మయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన.గంగాధర్ యూత్ నాయకులు కేశబోయిన. చంద్రబోస్ గిరిగాని.రవి జాటోతు.శంకర్ బానోతు.

బొజ్య నాయక్ కూతురు.అనుదీప్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ యాసారపు. వెంకటయ్య బొమ్మరబోయిన. కొమురయ్య బెల్లంకొండ. సోమనర్సయ్య ధర్మరపు.యకయ్య రాయారపు.స్వామి గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మందపురి.సతీష్ నిమ్మల.నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర ప్రభ క్యాలెండర్ ఆవిష్కరణ

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) జనవరి : 8

ఆంధ్ర ప్రభ క్యాలెండర్ ను ఈరోజు స్థానిక శ్రీ లహరి డిజిటల్ %డ% ఈవెంట్ స్టూడియోలో సంగారెడ్డి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ , పద్మశాలి పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల విశ్వనాథం , పద్మశాలి యువజన విభాగం కాన్సెన్సీ అధ్యక్షులు శ్రీరామ్ వెంకట్ , కార్యదర్శి దండేనాగరాజు , పలువురు ఈ క్యాలెండర్ ఆవిష్కరణ చేయటం జరిగింది.. కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

## గోవు దానం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) జనవరి 8



నంద్యాల జిల్లా వేంపేట వాస్తవ్యులు ఆర్. శంకర్ నాయక్ వెంకట లక్ష్మమ్మ బాయి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీశ్రీశ్రీ దత్త సాయి మౌన స్వామి ఆధ్యాత్మిక ఆశ్రమము లో గోవు దానం చేయడం జరిగింది.... గోదానం చేసినటువంటి ఈ దంపతులకు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో పాటు మౌన స్వామి ఆశీర్వదనాల తో చందు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం తో గోదానాన్ని స్వీకరించడం జరిగింది....

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి

( నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి దయానంద రెడ్డి / జనవరి 8:



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ పాతూరి నర్సింలు, ఇటీవల అనారోగ్యంతో మర ణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన చేవూరి చంద్రయ్య, సౌడ బాల్ రాజ్,లు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌడ బాలరాజు కు ఇద్దరు కుమార్తెలు ఉండగా వారి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. మునుముందు వారి పై చదువులకు ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ అభినందన

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) జనవరి 8

సదాశివపేట పట్టణము వెంకటాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు శ్రీ.జి. సురేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం మండల విద్యాధికారి ఎన్ శంకర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది. వారి యొక్క బంధుమిత్రుల, బృందం సమూహంలో హాజరై శ్రీ నీలి తుక్ దేదాస్ ఉద్యోగ విరమణ పొందడంతో ఆయనకు ఘనంగా వెడ్కోల్ పలికారు. ఈ సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులందరూ హాజరైనారు.

## సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న తొర్రూరు చిన్నారులు

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 08

భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సంక్రాంతి స్వర్ణ నంది పురస్కార వేడుక కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన బేడ బుడగ జంగాల ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ తూర్పాటి పాండు మనవరాలు తూర్పాటి కీర్తి కిరీటాలు చిన్నారులు తూర్పాటి బన్నాలి,కిన్నెర ప్రశాలి ప్రతిభ పాటవాలను గుర్తించి సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారాన్ని అందించి సత్కరించినట్లు భారత్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ లలితారావు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణానికి చెందిన తూర్పాటి నీలేష్-రూపా దంపతుల కూతురు తూర్పాటి బాన్సాలి, కిన్నెర ప్రకాష్- వైశాలి దంపతుల కూతురు కిన్నెర ప్రశాలి లు భారత్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ లలితారావు చేతుల మీదుగా సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్నారు. పురస్కారం అందుకున్న విద్యార్థుల గ్రాండ్ ఫాదర్ తూర్పాటి పాండు మాట్లాడుతూ మా మనవరాళ్లు కూచిపూడికి ఎంపిక అయి వాడు అనుకోవడం



సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మంచి ప్రతిభ కనబరిచి గుర్తింపు సాధించాలని కోరారు.అనంతరం తూర్పాటి బన్సాలి, కిన్నెర ప్రశాలి మాట్లాడుతూ భవిష్యత్తులో కూచిపూడి నృత్యానికి వన్నె తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు.తమ ప్రతిభను గుర్తించి పురస్కారాన్ని అందించిన భారత్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ లలితారావు కి ఆ సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న తూర్పాటి బాన్సాలి, కిన్నెర ప్రశాలి లను బేడ బుడగ జంగాల ప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.